క్లుప్తంగా

తిరుపతికి వెళ్లి పింఛన్ పంపిణీ



వైద్యశాలలో రాజేశ్వరికి పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

బేస్తవారిపేట: మండలంలోని శింగసానిపల్లెకు చెందిన మండ్ల రాజేశ్వరీ తిరుపతిలోని స్విమ్స్ వైద్యశాలలో కిడ్నీ డయాలసిస్ చేయించుకుంటోంది. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెకు కోనపల్లె సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రవీంద్రరెడ్డి అక్కడకు వెళ్లి రూ.10 వేల పింఛన్ నగదు అందజేశారు.

శనగ సాగులో జాగ్రత్తలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఏఓ

గిద్దలూరు రూరల్: శనగ పంటలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ అధికారి విజయభాస్కర్‌రెడ్డి కోరారు. పాదల కుంటపల్లెలోని శనగ పంటలను శుక్రవారం పరిశీలించారు. నల్లరేగడి భూముల్లో శనగ పంటలకు తగు పోషకపదార్థాలు అందడం లేదన్నారు. వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి రైతులకు వివరించారు. రైతులకు వ్యవసాయంలో కలిగే సందేహాలను నివృత్తి చేసేందుకు వ్యవసాయశాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు ఉన్నారు.

కమనీయం..కల్యాణం

ఉలవపాడు: మండల పరిధిలోని కరేడులో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. స్థానిక బస్టాండ్ సెంటర్ సమీపంలోని కోదండరామస్వామి దేవస్థాన ఆవరణలో కల్యాణ వేడుక నిర్వహించారు. వేదపండితులు మంత్రోచ్చరణ మధ్య కల్యాణ వేడుక కన్నులపండువగా సాగింది. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు.

సమస్యలు పరిష్కరించేందుకే రీ సర్వే

సీఎస్‌పురం: భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రీ సర్వే నిర్వహిస్తుందని డివిజనల్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారాయుడు అన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా మండలంలోని బోడావులదిన్నె రెవెన్యూలో జరుగుతున్న రీ సర్వేను శుక్రవారం ఆయన పరిశీలించారు. రైతులు తమ వద్ద ఉన్న ఆధారాలను వీఆర్వోలకు అందించి రీ సర్వే త్వరితగతిన పూర్తయ్యేందుకు సహకరించాలని ఆయన కోరారు. వీఆర్వో శివశంకర్, సింగిల్‌విండో డైరెక్టర్ వాడా లక్ష్మీరెడ్డి, సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

యర్రగొండపాలెం: పాఠశాలల్లో జరిగే సమ్మెటివ్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఎంఈవో పి.ఆంజనేయులు ఆదేశించారు. మండలంలోని గోళ్లవిడిపిలో శుక్రవారం జరుగుతున్న ఇంగ్లిష్ సమ్మెటివ్ పరీక్షను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులు ట్యాబ్స్‌ ద్వారా నేర్చుకున్న వాటిని ప్రత్యేకంగా నిర్వహించాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నత చదువుల కోసం ప్రయత్నిస్తున్న ప్రభుత్వ చర్యలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు సిద్ధం చేసిన మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మోటార్లు చోరీ

టంగుటూరు: రక్షిత మంచినీటి పైపులైను మోటార్లను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన సంఘటన మండలంలోని కారుమంచి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. కారుమంచి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకుకు చెరువు నుంచి నీరందించి గ్రామ ప్రజలకు సరఫరా చేస్తుంటారు. ఈ క్రమంలో పంచాయతీ సిబ్బంది శుక్రవారం తెల్లవారుజామున నీటిని పంపిణీ చేసేందుకు ఒక మోటారు వద్దకు రాగా కనిపించలేదు. అక్కడి నుంచి మరో మోటారు నుంచి నీరందించడానికి వెళ్లగా అది కూడా అదృశ్యమైంది. దీంతో రెండు మోటార్లు చోరీకి గురైనట్లు నిర్ధారించుకుని గ్రామ సర్పంచ్ మన్నం శ్రీనివాసుకు, సచివాలయ కార్యదర్శి రామకృష్ణకు సమాచారం అందించారు. చోరీకి గురైన మోటార్ల విలువ రూ.లక్ష ఉంటుందని పంచాయతీ కార్యదర్శి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు

సంక్షేమం కోసం రూ. 30 కోట్లు



తర్లుపాడు: పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేపీ



పొదిలి: చంద్ర చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

తర్లుపాడు: పింఛన్ల కోసం రూ. 15 కోట్లు, సంక్షేమ పథకాల కోసం రూ. 15 కోట్లు మండలంలో ఖర్చు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. శుక్రవారం సీడీపీవో కార్యాలయంలో నిర్వహించిన పింఛన్ల వారోత్సవాల్లో మాట్లాడారు. 147 నూతన పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు మురారి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, సర్పంచ్‌లు పెద్ద మస్తాన్, జాన్ రత్నం, రామాంజనేయరెడ్డిలు మాట్లాడారు.

భూ హక్కు పత్రాల అందజేత

కారుమానుపల్లిలో రీసర్వే పూర్తి కాగా.. హక్కుదారులకు ఎమ్మెల్యే భూరక్ష పత్రాలను అందజేశారు. హక్కు పత్రంలోని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. ఎంపీపీ భూలక్ష్మీ రామసుబ్బారెడ్డి, తహసీల్దార్ బి.శ్రీనివాసులు, వైస్ ఎంపీపీలు చెన్నకేశవులు, సుజాత, కో ఆప్షన్ అక్బర్‌అలీ, ఎంపీటీసీలు పార్వతిరమేష్‌రెడ్డి, అంకమ్మ, సర్పంచ్‌లు పి.వరాలు, రామిరెడ్డి, పెద్దబాలసుబ్బమ్మ, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, బాలయ్య, వైస్ సర్పంచ్‌లు సత్యనారాయణరెడ్డి, శాంతరావు, సీహెచ్ వెంకటేశ్వర్లు, నాయకులు కొండారెడ్డి, అక్కాలు, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, హరి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుదీకరణ పనులు ప్రారంభం

తర్లుపాడు: తర్లుపాడు, సీతానాగులవరంలోని జగనన్న లేఔట్‌లలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఏర్పాటు చేసిన విద్యుదీకరణ పనులను ఎమ్మెల్యే కేపీ శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో ఎస్.నరసింహులు, విద్యుత్ ఏఈ హనుమానాయక్, సర్పంచ్‌లు ఆంజనేయులు, వరాలు, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్ర సేవలు మరువలేనివి

పొదిలి రూరల్: సీనియర్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపులి చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ అన్నారు. శుక్రవారం అన్నవరంలో జరిగిన సంస్మరణ సభకు హాజరై చంద్ర చిత్ర పటానికి నివాళులర్పించారు. కసిరెడ్డి రమణారెడ్డి, చెన్నారెడ్డి, జి. శ్రీనివాసులు, కొత్తపులి బ్రహ్మారెడ్డి, గూడూరి వినోద్, రాములవీడు శ్రీను, గిరిబాబురెడ్డి, షరీఫ, ఉన్నారు.

అర్హతే ప్రామాణికంగా పింఛన్లు



పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా..



గిద్దలూరు: ఎమ్మెల్యేను ఘనంగా సన్మానిస్తున్న దృశ్యం

గిద్దలూరు రూరల్: పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పింఛన్లు అందజేస్తున్నామని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. పింఛన్ల వారోత్సవాల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం, నగర పంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం కొత్తగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. రూరల్ పరిధిలో 154, నగర పంచాయతీ పరిధిలో 113 మంజూరు అయినట్లు తెలిపారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, ఎంపీపీ కడప లక్ష్మీ, జెడ్పీటీసీ బుడతా మధుసూదనరావు, కమిషనర్ వై.రామక్రిష్ణ, ఎంపీడీఓ ఆకుల రంగనాయకులు, వైస్ చైర్మన్, ఆర్.డి.రామక్రిష్ణ, మాజీ ఏఎంసీ కోటా నరసింహులు, వైస్ ఎంపీపీ నోవెల్, మాజీ ఎంపీపీ వంశీధరరెడ్డి పాల్గొన్నారు.

కంభం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం

గిద్దలూరు రూరల్: పట్టణంలోని రాచర్ల రోడ్డులోని సచివాలయంలో ఆధార్ సేవల కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యేను వైఎస్సార్ సీపీ నాయకులు గోన రంజిత్‌కుమార్ గజమాలతో ఘనంగా సత్కరిస్తూ స్వాగతం పలికారు. చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, కమిషనర్ వై.రామక్రిష్ణ, కౌన్సిలర్ సాయిపోగు రిబ్కా పాల్గొన్నారు.

ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చిన మహేశ్వరుడు



మార్కాపురం: ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న శివపార్వతులు

మార్కాపురం టౌన్: పుష్యమాసం పౌర్ణమి సందర్భంగా శివాలయంలో శుక్రవారం శంకరుడు పార్వతీ సమేతుడై ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చాడు. ప్రతి ఏడాది పుష్యపౌర్ణమి సందర్భంగా మహేశ్వరుడు ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిస్తాడు. అనంతరం స్వామివారి జన్మనక్షత్రమైన అరుద్రను పురస్కరించుకుని ఆలయంలో అన్నాభిషేకంను నిర్వహించారు. నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు జరిగింది. ఈవో చెన్నకేశవరెడ్డి, చైర్మన్ కేశవరావు, ధర్మకర్తల ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ, పలువురు కౌన్సిలర్‌లు స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు అంజ నేయశర్మ, తేజ శర్మలు స్వామివారికి అభిషేకాలు, పూజలు చేశారు.



పొదిలి: స్వామి వారి దర్శనం చేసుకుంటున్న భక్తులు

ఈశ్వరుని ద్వార దర్శనం

పొదిలి: స్థానిక శ్రీ నిర్మమహేశ్వర స్వామి ఆలయంలో ఆరుద్రోత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా బ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో నందీశ్వర సేవలు చేశారు. శివుని పుట్టిన నక్షత్రాన్ని ఉద్దేశంచి ఆరుద్రోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అలంకరించిన తేరుపై శివపార్వతులను ప్రధాన ద్వారం వద్ద ఊరేగింపుగా తీసుకవచ్చారు. రామ్మూర్తి ఆధ్వర్యంలో పూజారులు సుధాకర్, వాసు, సుబ్బ నరసయ్య కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు యక్కల శేషగిరిరావు, అప్పల శంకర్ గురుస్వామి, మాకినేని అమరసింహం, ఎండోమెంట్ అసిస్టెంట్ కాటూరి ప్రసాద్ పాల్గొన్నారు.

మహాజన సోషలిస్టు పార్టీ విస్తరణపై దృష్టి



మాట్లాడుతున్న బ్రహ్మయ్య

మార్కాపురం: మహాజన సోషలిస్టు పార్టీ విస్తరణపై దృష్టి పెట్టామని జిల్లా సమన్వయకర్త బ్రహ్మయ్య మాదిగ చెప్పారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన పార్టీ సమావేశం, ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. గ్రామస్థాయి నుంచి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గత 20 ఏళ్ళ నుంచి ఎంఆర్‌పీఎస్ అనేక పోరాటాలు చేసిందని చెప్పారు. కుల, మతాలకు అతీతంగా సమస్యలపై తాము పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గాల ముఖ్య నాయకులైన పందీటి కాశీరావు, ఆదిమూలపు ప్రకాష్, పీటర్, దారివేముల బాబ్జీ, పిలిప్, లూకా పాల్గొన్నారు.

65 మందికి వైద్య పరీక్షలు

ముండ్లమూరు: ఈదరలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం ద్వారా 65 మందికి వైద్యపరీక్షలు నిర్వహించినట్లు మారెళ్ల వైద్యాధికారి సీహెచ్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ క్లినిక్‌లో 104 వాహనం ద్వారా శుక్రవారం 65 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారన్నారు. 104 డీఈఓ వెంకట ప్రసాద్, ఏఎన్ఎం గౌస్మున్నీసా, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యశాల తనిఖీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలను విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డీజీ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ వారి ఆదేశాల మేరకు ఒంగోలు విజిలెన్స్ డీఎస్పీ అశోక్‌వర్ధన్ ఆధ్వర్యంలో అధికారులు వైద్యశాలను తనిఖీ చేశారు. వైద్యశాలలోని మౌలిక వసతులు, రోగుల పట్ల వైద్య సిబ్బంది స్పందించే విధానాన్ని అడిగి తెలుసుకుని.. రికార్డులను పరిశీలించారు. విజిలెన్స్ తహసీల్దార్ పాల్, ప్రభుత్వ వైద్యుడు సూరిబాబు ఉన్నారు.



వైద్యశాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

నేడు పింఛన్ల పంపిణీ

కొమరోలు: మండలంలో నూతనంగా మంజూరైన వైఎస్సార్ పింఛన్ కానుకలను గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు శనివారం పంపిణీ చేస్తున్నట్లుగా ఎంపీడీవో నరసయ్య తెలిపారు. 148 నూతన పింఛన్లు మంజూరయ్యాయని, వాటిని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే రాంబాబు చేతుల మీదుగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

11 నుంచి క్రికెట్ టోర్నమెంట్

కొమరోలు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 11వ తేదీ నుంచి గిద్దలూరు తాలూకా స్థాయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఈనెల 11 నుంచి 17వ తేదీ వరకు క్రికెట్ టోర్నమెంటు జరుగుతుందని, ఆసక్తి గల క్రీడాకారులు వివరాలకు 7288819097, 9963202129 నంబర్లను సంప్రదించాలన్నారు.

కంది పంట పరిశీలన



గంగంపల్లెలో కంది పంట పరిశీలిస్తున్న బాలాజీ నాయక్

రాచర్ల: మండలంలోని కాలువపల్లె పంచాయతీ పరిధిలోని గంగంపల్లె గ్రామంలో వ్యవసాయశాఖ ట్రయిల్ కోసం ఇచ్చిన ఎల్ఆర్‌జీ 223 కంది పంట రకాన్ని గిద్దలూరు ఏడీఏ డి.బాలాజీనాయక్ శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్‌జీ 223 కంది పంట మన ప్రాంతానికి బాగా అనుకూలమైందని రైతులకు వివరించారు. వ్యవసాయాధికారి షేక్.మహమ్మద్ రఫీక్, కాలువపల్లె అగ్రికల్చర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు. జ

అర్హులందరికీ సకాలంలో రుణాలు

ముండ్లమూరు: జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైన ముందస్తు రుణాలు అర్హతగల సంఘాల్లోని మహిళలందరికీ మంజూరు చేస్తామని ఏపీఎం హనుమంతరావు అన్నారు. నాయుడుపాలెం పంచాయతీ పరిధిలోని తమ్మలూరు జగనన్న లేఅవుట్‌లో శుక్రవారం హౌసింగ్‌డే కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ పరిధిలో 41 మందికి గాను 22 మందికి బ్యాంక్ లింకేజీ ద్వారా ప్రత్యేక రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు. హౌసింగ్ ఏఈ హనుమంతరావు, సీసీ మోహనరావు, మహిళలు పాల్గొన్నారు.

ఓబుల్‌రెడ్డికి మంత్రి సురేష్ పరామర్శ

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి చిన్న ఓబుల్‌రెడ్డిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల ఆయన తండ్రి ఓబుల్‌రెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ముందుగా ఓబుల్‌రెడ్డి చిత్రపటానికి మంత్రి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ జబీవుల్లా, వైఎస్సార్ క్రీడా వికాసం అధ్యక్షుడు ఎస్.వెంకటరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు ఎం.వెంకటరెడ్డి, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, సి.నాగయ్య పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



ఓబుల్‌రెడ్డిని పరామర్శిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు బూచేపల్లి పరామర్శ

దర్శి: గ్రామానికి చెందిన భవనం మురళి అనే వైఎస్సార్ సీపీ కార్యకర్త పొలంలో పాముకాటుకు గురై దర్శి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ గురువారం ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్యం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ఎం బాషా తదితరులున్నారు.



మురళిని పరిమర్శిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

మహిళా సంక్షేమం ధ్యేయం

తాళ్లూరు: మహిళా సంక్షేమ అభివృద్ధికి అన్ని శాఖలు కలిసి పని చేయాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల కోఆర్డిటర్ సీహెచ్ కిరణ్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాల్లో శుక్రవారం ఆరోగ్య, ఆశ, మండల మహిళా సమాఖ్య, అంగన్‌వాడీ టీచర్లలతో సమావేశం నిర్వహించారు. జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల కోఆర్డినేటర్ సీహెచ్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి కుటుంబంలో ప్రతి ఒక్కరికీ ఆర్‌సీహెచ్ నంబర్‌లో గర్భిణులు, బాలింతలు, రెండు సంవత్సరాల్లోపు పిల్లలకు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేయాలని కోరారు. సీడీపీఓ సీహెచ్ భారతి, మండల వైద్యాధికారి ఖాదర్ మస్తాన్ బి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.



పీహెచ్‌సీలో మాట్లాడుతున్న కిరణ్‌కుమార్

జగనన్న పాలనలో ప్రతిరోజు పండగే



పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ

– ఎమ్మెల్యే కేపీ.నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: జగనన్న పాలనలో ప్రతిరోజు పండగేనని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మండలంలోని వద్దిమడుగు గ్రామంలో శుక్రవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలును వివరిస్తూ ప్రజలకు పాంప్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు ఈనెల నుంచి రూ.2750కు పెంచి అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో సుమారు 90 శాతానికిపైగా అర్హులకు పథకాలతో లబ్ధిచేకూరిందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తుందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన పార్టీ నాయకులు, అధికారులకు ప్రజలు నీరాజనం పలికారు. ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ పిన్నిక పిచ్చయ్య యాదవ్, ఎంపీటీసీ చెక్కర వెలుగొండయ్య, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు ఉన్నారు. వారికి సర్పంచ్ పిచ్చయ్య, ఉప సర్పంచ్ యూతామ్, భూదాల రవికుమార్, కిషోర్‌కుమార్, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, మహిళలు పూలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ గొంగటి జెనీఫా, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు తాతిరెడ్డి చిన వెంకటరెడ్డి, వెలుగొండ దేవస్థానం చైర్మన్ ఎస్.తిరుపతిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, బూదాల థామస్, ఏసేబు, మాజీ మండల పార్టీ కన్వీర్ రాచమళ్ల వెంకటరామిరెడ్డి, సర్పంచ్‌లు గొలమారి భవాని తిరుపతిరెడ్డి, పాలూరి లక్ష్మిసాంబ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి, రమణమ్మ, వెంకటేశ్వరరెడ్డి, ప్రకాస్‌రెడ్డి, బోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ఇన్‌చార్జి ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఏపీఎం గోపాలకృష్ణారెడ్డి, ఏఓ ప్రసన్న రంగలక్ష్మి, బైరెడ్డి కొండారెడ్డి, స్థానిక పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయం



తాళ్లూరులో అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

తాళ్లూరు: రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం ఆవరణలో శుక్రవారం వైఎస్సార్ యంత్ర సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ సన్న, చిన్నకారు రైతులకు విత్తనం నుంచి కోత వరకు అవసరమైన పరికరాలను వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రం ద్వారా అందించి ఆదాయం పెంచటానికి కోట్ల విలువైన పరికరాలను సమకూర్చుతున్నట్లు తెలిపారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, వైస్ ఎంపీపీ ఐ. వెంకటేశ్వర రెడ్డి, ఎంఈఓ జి. సుబ్బయ్య, ఎంపీటీసీ బాల కోటయ్య, ఎంఈఓ నాగరాజు , వీఏఏ రాజశేఖర్ రెడ్డి, వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.